క్లుప్తంగా

నిరుపేద ఆణిముత్యం



గోల్డ్ మెడల్ అందుకున్న సాయిబాబా

చింతపల్లి: మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన ఆరెకంటి సాయిబాబా హైదరాబాద్‌లోని సిటీ కాలేజీలో డిగ్రీ పూర్తిచేసి తెలుగు సబ్జెక్ట్‌లో గోల్డ్ మెడల్ సాధించాడు. సాయిబాబా ఆరో తరగతి చదువుతున్నప్పుడే అతడి తల్లిదండ్రులు మృతిచెందారు. సాయిబాబా ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటూ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ నుంచి పదో తరగతి, స్థానికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తిచేశాడు. హైదరాబాద్‌లోని సిటీ కాలేజీలో 2017–2020 మధ్య డిగ్రీ పూర్తిచేసిన సాయిబాబా గురువారం నిర్వహించిన కాన్వకేషన్ కార్యక్రమంలో గోల్డ్ మెడల్ అందుకున్నాడు. చిన్నతనం నుంచి చదువులో రాణిస్తున్న సాయిబాబాను గ్రామస్తులు బంధువులు అభినందించారు.

ఏజీపీగా రమాశంకర్



దేవరకొండ : దేవరకొండ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపీగా సీనియర్ న్యాయవాది నెమ్మికంటి రమాశంకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న మూడేళ్లపాటు ప్రభుత్వ న్యాయవాదిగా సేవలు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రమాశంకర్ 23ఏళ్లుగా దేవరకొండ కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ కొనసాగిస్తున్నారు. తన నియామకానికి సహకరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రవేశాలకు దరఖాస్తు గడువు పొడిగింపు

దేవరకొండ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం డిగ్రీ(బీఏ, బీకాం, బీఎస్సీ) కోర్సుల్లో చేరేందుకు చివరి తేదీ అక్టోబర్ 30వ రకు గడువు పొడిగించినట్లు దేవరకొండ ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమావత్ రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరేందుకు విద్యార్హతలు, ఫీజు తదితర వివరాలను సంబంధిత వెబ్‌సైట్ పొందుపర్చినట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్:7382929721ను సంప్రదించాలని కోరారు.

కొమురం భీంకు నివాళి



ఆశ్రమ పాఠశాలలో కొమురం భీం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దవూర : ఆదివాసీల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన కొమురం భీం 84వ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ధీరావత్ బాలోజీ, వసతి గృహ సంక్షేమ అధికారి కొల్లు బాలకృష్ణ, ఉపాధ్యాయులు శ్రీనునాయక్, సంధ్యా, షాహీన్‌బేగం, ఏఎన్ఎం జ్యోతి, హాస్టల్ సిబ్బంది విజయ్, నాగేందర్, రాము, లింగయ్య, రాములమ్మ, సోని, వనజమ్మ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మోర్చా నూతన కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందజేస్తున్న మండల అధ్యక్షుడు రమేశ్

చింతపల్లి : భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల గిరిజన మోర్చా నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమావత్ యుగంధర్ నాయక్‌ను ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహంగీర్ భాయ్,మండల ఉపాధ్యక్షులు కుందేళ్ళ చెన్నకేశవ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్,పున్న బీమేశ్, రామవత్ మధు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలి

మిర్యాలగూడ అర్బన్: నిత్యావసర వస్తువుల ధరాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో కూరగాయల దండలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి రవినాయక్ అన్నారు. . ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రామకృష్ణ, సూర్యం, సీతారాములు, నీరజ, సైదులు, యశోద, పద్మ పాల్గొన్నారు.

అభివృద్ధి వైపు అడుగులు!

- రోజు రోజుకూ విస్తరిస్తున్న 'హాలియా'
- నివాసం ఏర్పరచుకునేందుకు ఆసక్తి చూపుతున్న ప్రజలు
- పెరుగుతున్న ఇళ్ల ప్లాట్ల ధరలు
- మెరుగైన మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రణాళికలు



హాలియా పట్టణం వ్యూ

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గానికి కేంద్రం బిందువుగా ఉన్న హాలియా పట్టణం రోజురోజుకూ విస్తరిస్తోంది. అనుముల గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ స్థాయికి ఎదిగింది. ఒక పక్క హాలియా పట్టణాన్ని తాకుతూ 167 నంబర్ కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి వెళ్తుండగా మరో పక్క 565 నంబర్ నకిరేకల్–నాగార్జున సాగర్ వరకు జాతీయ రహదారులు వెళ్తున్నాయి, దీంతో పాటు హాలియా పట్టణం చుట్టూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు చేయడంతో ధరలు గతం కంటే రెట్టింపులో పలుకుతున్నాయి.

23వేలు దాటిన జనాభా..

హాలియా పట్టణం మూడు వైపులా విస్తరించి అపార్ట్‌మెంట్లు వెలుస్తుండడంతో జనాభా కూడా రెట్టింపు అవుతోంది. హాలియా మున్సిపాలిటీలో 2011 జనాభా లెక్కల ప్రకారం 20130 మంది ఉండగా మొత్తం 12వార్డులు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 17371 మంది ఉన్నారు. మున్సిపాలిటీ లెక్కల ప్రకారం ప్రస్తుతం 5600 నివాస గృహాల వారు ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. ప్రస్తుతం జనాభా 23 వేలు దాటింది. ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు అన్ని వర్గాల వారు వారి అవసరాల నిమిత్తం ఇక్కడే ఉండేందుకు వస్తున్నారు. పట్టణంలో గత ప్రభుత్వ హయాంలో ప్రధాన రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పనులు పూర్తిగా కాగా, వెజ్ అండ్ నాన్ వెజ్, ఇండోర్ స్టేడియం తదితర పనులు కొనసాగుతున్నాయి. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తరువాత స్థానిక ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి చొరవతో హాలియా పట్టణం మరింత అభివృద్ధి దిశగా కొనసాగనుంది.

రియల్ ఎస్టేట్ రంగంలో వృద్ధి

ఉపాధ్యాయులకు, ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతర వర్గాల వారికి పట్టణంలోని ఆయా బ్యాంకులు గృహ నిర్మాణాలకు రుణ సదుపాయం కల్పించడంతో రియల్ ఎస్టేట్ రంగం జోరుగా సాగుతోంది. పట్టణంలోని పలు కాలనీలో 10ఏళ్ల క్రితం గజం ధర రూ. 3వేల నుంచి రూ. 5వేలలోపే పలకగా నేడు రూ. 15 వేల నుంచి రూ. 20వేలపైనే పలుకుతోంది. పట్టణం చుట్టూ 15 నుంచి 20 పైనే లే అవుట్లు వెలిశాయి.

రెండు గ్రామాల విలీనంతో..

హాలియా మున్సిపాలిటీ పరిధిలో సమీపంలో ఉన్న కొత్తపల్లి, మధారిగూడెం గ్రామాలను హాలియా మున్సిపాలిటీలో విలీనం చేస్తే ఈ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందనుంది. కొత్తపల్లి, మధారిగూడెం గ్రామాలకు చెందిన శివారు భూములు హాలియా మున్సిపాలిటీ పట్టణానికి సమీపంలో ఉన్నాయి. దీంతో ఆ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్లు చేయడంతో ప్లాట్ కొనుగోలు చేసిన లబ్ధిదారులు ఆయా గ్రామాలకు ఇంటి పన్ను, నీటి పన్నులు చెల్లించాల్సి వస్తోంది. పేరుకు మున్సిపాలిటీలో ప్లాట్లు ఉన్నా ఇంటి పన్ను, నీటి పన్ను సమీప గ్రామాలకు చెల్లించాల్సి ఉంది. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్ధిదారులు మున్సిపాలిటీ మార్కెట్ ధరను పొందలేక మరో పక్క మున్సిపాలిటీ నుంచి ఎలాంటి సౌకర్యాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి చొరవ తీసుకొని రెండు గ్రామాలను హాలియా మున్సిపాలిటీలో విలీనం చేస్తే పట్టణం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు

వేములపల్లి : గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేలా గ్రామ మంచినీటి సహాయకులు కృషి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో మిషన్ భగీరథ ఆధ్వర్యంలో వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన డీఈ వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మంచినీటిని అందించడంలో నీటి సహాయకులు నిర్లక్ష్యం వహించొద్దన్నారు. పరిశుభ్రమైన నీటిని అందించకపోతే ప్రజలు అనారోగ్యానికి గురవుతారని, ఎప్పటికప్పుడు నీటి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించి పరీక్షించాలన్నారు. గ్రామాల్లో పైపు లైన్ల లీకేజీలు లేకుండా చూసుకోవాలని, చేతి పంపులకు మరమ్మతులు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగాభవాని, శిక్షకులు జెర్రిపోతుల ప్రసాద్, క్రాంతికుమార్, వెంకన్న, శ్రీనివాస్, వెంకట్, నీటి సహాయకులు, హెల్పర్లు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలి

దేవరకొండ : భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్యకర్త భాగస్వామి కావాలని ఆ పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండ పట్టణంలో గిరిజనమోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి సురేష్,పట్టణ అధ్యక్షుడు గుండాల అంజయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేష్‌నాయక్, అధికార ప్రతినిధి వినోద్ రాథోడ్, జిల్లా భాస్కర్, నీలా ఇందిర, దశరథ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



మిర్యాలగూడ టౌన్ : వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది



చింతపల్లి : వాల్మీకి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

మిర్యాలగూడ టౌన్ : ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో ఎం.శేషగిరిరావు, డివిజనల్ పంచాయతీరాజ్ కార్యాలయంలో రాఘవారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐలు ఠాగూర్ రామకృష్ణ, భాణావత్ సత్యనారాయణ, జేపీ నాయక్, వెంకట్‌రెడ్డి, ఎంపీఓ రమేష్, ఏపీఓ కళావతి, జేపీ పోషయ్య, ఫిరోజ్, క్రాంతి పాల్గొన్నారు.

చింతపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రెవెన్యూ సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఆర్ ఐ సునీత, శ్రీనివాస్ రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం ఐసీటీసీ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ సలహాదారుడు ఆంగోతు నందులాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఎల్ఈడీ ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ స్వచ్ఛ సంస్థ సిబ్బంది శిరీష, బలరాం, నీలా లలిత, కాశయ్య పాల్గొన్నారు.

అనుముల శ్రీనివాస్ రెడ్డికి జానారెడ్డి పరామర్శ



అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న జానారెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. దీంతో గురువారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి మండల కేంద్రంలో అనుముల శ్రీనివాస్ రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మిర్యాలగూడ టౌన్ : రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలైన ఘటన గురువారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం కోదాడ–జడ్చర్ల ప్రధాన రహదారి ఆలగడప సమీపంలోని పాల కేంద్రం వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టడంతో అవంతిపురం గ్రామానికి చెందిన ఫొటో గ్రాఫర్ పాడిశెట్టి నాగయ్య తీవ్ర గాయాలయ్యాయి. నాగయ్య ఆలగడప నుంచి అవంతిపురం వస్తుండగా అవంతిపురం నుంచి ఆలగడప వైపు వెళ్తున్న మరో ద్విచక్రవాహనం రెండు ఎదురెదురుగా ఢీకొట్టాయి. దీంతో నాగయ్యకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో మిర్యాలగూడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు బంధువులునల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

నకిలీ మందులను విక్రయిస్తే చర్యలు తప్పవు

మిర్యాలగూడ : నకిలీ పురుగు మందులను విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని డీఏఓ శ్రవణ్‌కుమార్ పోలీసులను కోరారు. గురువారం మిర్యాలగూడ మండలంలో పలు ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేయగా అందులో సింమెంట్ కంపెనీకి చెందిన చెస్ నకిలీ పురుగు మందులను గుర్తించినట్లు తెలిపారు. 11.5కిలోల స్టాక్‌ను గుర్తించగా దాని విలువ సుమారు 53వేలు ఉంటుందని తెలిపారు. ఈ విషయంపై పూర్తిగా విచారించామని, నకిలీ పురుగు మందులు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. విచారణలో దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నుంచి వచ్చినట్లు తేలిందన్నారు. అక్కడికి వెళ్లి విచారించి తనిఖీలు చేశామని తెలిపారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట డీఏఏ దేవ్‌సింగ్, ఏఓ సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని వినతి



హాలియా : ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

హాలియా : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హాలియాలో ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం వల్ల స్కాలర్‌షిప్ మీద చదివే ద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, బాత్‌రూమ్స్ సరిపడా లేక జూనియర్ కళాశాల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కళాశాల ప్రహరీ పూర్తి చేయాలని నియోజకవర్గంలోని పలు మండల కేంద్రాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న కేజీబీవీ, బీసీ బాలుర వసతి గృహాలకు తక్షణమే సొంత భవనాలను నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ అనుముల మండల కమిటీ సభ్యులు వర్షిత్, నాగరాజు, సంతోష్, గణేష్, దత్తు పాల్గొన్నారు.

కొనసాగుతున్నడిగ్రీ, పీజీ కళాశాలల బంద్

మిర్యాలగూడ టౌన్ : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ, పీజీ కళాశాలల సమ్మె కొనసాగుతుంది. కొనసాగించారు. ఈ సమ్మెలో భాగంగా శ్రీ చైతన్య, డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగోజు రవి, దామోర శ్రీనాథ్, ఇంద్రాసేనారెడ్డి, కుక్కల నాగార్జునరెడ్డి, సరికొండ సత్యం, జానకిరాములు, దైద సత్యం, వినయ్, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

- సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



క్రీడాకారులతో కలిసి కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : క్రీడలు మానసిక, శారీరక ధృఢత్వానికి దోహందంతో పాటు ఐకమత్యాన్ని పెంచుతాయని సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ డివిజన్ స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన డివిజన్ స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడిపోయిన వారు నిరాశకు లోనుకాకుండా మళ్లీ పోరాట ప్రతిభను కనబర్చాలన్నారు. డివిజన్‌స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను డివిజన్‌స్థాయి క్రీడాపోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి కొద్దిసేపు కబడ్డీ ఆడి క్రీడా కారులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ యడవెల్లి అనుపమనరేందర్‌రెడ్డి, ఎంఈఓ కృష్ణమూర్తి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిలా కన్వీనర్ వాసుదేవరావు, కౌన్సిలర్ గౌనీ సుధారాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నాయకులు కుకుడాల ఆంజనేయులు, పిల్లి ఆంజనేయులు, పీఈటీలు కోడుమూరు వెంకటరామిరెడ్డి, యడవెల్లి రాంబాబు, మజ్జిగపు కర్ణాకర్‌రెడ్డి, అనుముల యుగేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండను ప్రథమ స్థానంలో నిలపాలి



రాజీవ్ చౌక్ వద్ద నరేంద్రమోదీ, గడ్కరీ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బీజేపీ సభ్యత్వ నమోదులో తెలంగాణలోనే నల్లగొండను ప్రథమ స్థానంలో నిలపాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. గురువారం పార్టీ పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న సభ్యత్వ నమోదును పరిశీలించారు. అనంతరం పలువురికి సభ్యత్వాన్ని అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు బంటు సైదులు, వనం మధన్‌మోహన్, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శివ, మూల రాజిరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొట్టు సోములు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధే లక్ష్యం

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధాన లక్ష్యం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక రాజీవ్ చౌక్ వద్ద నకిరేకల్ నుంచి నాగార్జునసాగర్ వరకు రూ.516 కోట్లతో చేపడుతున్న నాలుగు లేన్ల రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర జాతీయ రహదారి మంత్రి నితిన్ జయరాం గడ్కరీ ఫ్లెక్సీలకు పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకులు బంటు సైదులు, వనం మధన్‌మోహన్, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శివ, మూల రాజిరెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొట్టు సోములు, యాదమ్మ పాల్గొన్నారు.

పల్‌రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి

హాలియా : పేద పిల్లల అభ్యున్నతికి పల్‌రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని అనుముల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుబ్బారావు అన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అనుముల ప్రాథమిక పాఠశాలలకు చెందిన నాల్గో తరగతి విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష కోసం స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశం కోసం విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్‌ను అందించి వారి బంగారు భవిష్యత్‌కు బాటాలు వేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, డైరెక్టర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి మాట్లాడుతూ పల్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించిన స్టడీ మెటీరియల్‌తో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే అనేక మంది పేద విద్యార్థులు గురుకుల పాఠశాల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సీజనల్ వ్యాధులు దూరం



గుర్రంపోడు : పాల్వాయిలో డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు



పెద్దవూర : పోతునూరు ఆరోగ్య ఉపకేంద్రంలో మందులను పరిశీలిస్తున్న డీటీడీఓ రాజ్‌కుమార్

గుర్రంపోడు : సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరూ పరిసర, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి, మండల ప్రత్యేక అధికారి వి. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని ఆములూరు, పాల్వాయి, గ్రామాల్లో శ్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, డ్రెయినేజీలు పరిశీలించారు. ఆములూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన బియ్యం నాణ్యతను పరిశీలించి మాట్లాడారు. అపరిశుభ్రత వల్ల దోమల బెడద ఎక్కువగా ఉంటుందని, గ్రామాల్లో ప్రతి రోజూ చెత్త తీసివేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ మంజుల, ఎంఈఓ నోముల యాదగిరి, ఇన్‌చార్జ్ ఎంపీఓ సుమలత, పీఆర్ ఏఈ శ్రీనివాస్‌రావు, ఏపీఓ గోపాల్‌రెడ్డి, ఏపీఎం యాదయ్య , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ముదిమాణిక్యం గ్రామాన్ని గురువారం మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్. దస్రునాయక్ సందర్శించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల, గ్రామ పంచాయతీ, పారిశుద్ధ్య వ్యవస్థ, హెల్త్ సబ్ సెంటర్, స్మశాన వాటిక, సెగ్రిగేషన్ షెడ్, కంపోస్ట్, అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్‌ను గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉంచుకోవడంతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అయన వెంట ఇంచార్జీ ఎంపీడీఓ ఎండీ మోహసిన్ బిన్ అహ్మద్, ఏపీఓ లావూడి సూర్యనాయక్‌లతో పాటు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దవూర : గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చి వీధుల్లో నీటి నిల్వలు లేకుండా చూసి అంటువ్యాధుల ప్రభలకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని పోతునూరు గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, ఆరోగ్య ఉపకేంద్రం, సెగ్రిగేషన్ షెడ్డు, వైకుంఠధామం, వన నర్సరీలను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం, యూపీఎస్‌లలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుపట్టికలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మానె ఉమాదేవి, ఏపీఓ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం వెంకట్రాం, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, ఎల్లయ్య, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.



అడవిదేవులపల్లి : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్

కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

వేములపల్లి : మండల కేంద్రంలో నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 30 మందికి శస్త్ర చికిత్సల కోసం కామినేని ఆస్పత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల్, సురేష్, ప్రసన్న, తుషారా, మార్కెటింగ్ మేనేజర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టరు

జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం షోయబుల్లాఖాన్



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వంపై సమరం సాగించిన అక్షర యోధుడు, జర్నలిజాకు నిలువెత్తు నిదర్శనం షోయబుల్లాఖాన్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం జప్తీవీర్పగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షోయాబుల్లాఖాన్ 104వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై దామోదర్ రెడ్డి,టి. శ్రీనివాస్‌రెడ్డి, పి. జగదీశ్వర్‌రెడ్డి, బలరాం, ఎన్. చంద్రకళ, రవి తదితరులున్నారు.